# గుంతల మయంగా రోడ్లు... ప్రయాణికుల పాట్లు

ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు... అధ్వాన్నంగా మారిన రోడ్లకు మోక్షమెప్పుడో..?

వర్షమొస్తే చెరువును తలపిస్తున్న వైనం... పట్టించుకోని అధికారులు

5 లో



18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 9 డిసెంబర్ 2024 | పేజీలు 8

## సమష్టి కృషితో ముఖ్యమంత్రి జిల్లాను

# సమగ్రాభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలి

- ప్రభుత్వానికి పేరుతెచ్చి పెట్టే విధంగా అధికారులు పని చేయాలి
- ప్రజా ప్రతినిధుల సిఫార్సుల పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుక్కు మళ్లింది
- అధికారుల పట్ల ముఖ్యమంత్రికి గౌరవం ఉంది..
- ప్రజా ప్రతినిధుల సిఫార్సు లకు స్పందించడం లేదని విద్యాశాఖపై ధ్వజమెత్తిన ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్
- అంకెల గారడి వద్దు నిజమైన పద్దులను చూపండి
- పార్లమెంట్ సభ్యులు దగ్గు ముళ్ళ ప్రసాద్ రావు
- స్వర్ణాంధ్ర 2047కు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో అత్యంత ఎక్కువ అభిప్రాయాల సేకరణ చేపట్టిన జిల్లాలలో చిత్తూరు జిల్లా 5వ స్థానంలో జిల్లా..
- జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి




**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా సమగ్రాబివృద్ధికి ప్రజా ప్రతినిధులతో అధికారులు అందరూ సమన్వయంతో ముందుకు వెళ్ళి అభి వృద్ధి పథంలో జిల్లాను ముందు వరసలో నిలిపి ప్రభుత్వానికి పేరు తెచ్చి పెట్టాలని, అలాగే ప్రజాప్రతినిధుల సిఫార్సులను తక్షణం పరిష్కరించే విధం గా అధికారులు ఉండాలని ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా,యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆది వారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఇంచార్జ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈనెల 12వతేదీతో దాదాపు 6 నెలలు కావస్తు న్నదని, ప్రభుత్వం జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు. అధికారులు జిల్లా స్థాయి నుండి గ్రామీణస్థాయి వరకు జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతి నిధులు అందించే సిఫార్సులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు గత ప్రభుత్వం హయాంలో అధికారుల మెడమీద కత్తిపెట్టి పనులు చేయించుకు న్నారని, అయితే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలా చేయకుండా అధికారులకు తగిన గౌరవమిచ్చే విషయాన్ని గుర్తించుకొని ప్రజలకు సేవలు అందించాలన్నారు. అధికారులు ఆ గౌరవా నికి అనుగుణంగా తమ ప్రజాప్రతినిధులతో కలిసి ముందుకు సాగాలన్నారు. ప్రజాసేవలో నిర్లక్ష్యానికి తావు లేకుండా రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా నడుచుకోవాలన్నారు తనపై నమ్మకముంచి ముఖ్యమంత్రి సొంత జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి

మిగతా 8లో

## ఏడు గంగమ్మల జాతరకు ముస్తాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు యుద్ధ ప్రాతిపదిక పై సన్నాహాలు జరుగుతున్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణ కైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతర ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతరకు



శీతాకాలంలో డిసెంబర్ మొదటి లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. జాతరఅంటే ఆయా గ్రామాల్లో మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వ హించి సంబరాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణ కైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం. ఏడు గంగమ్మల జాతరకు ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా నేటినుంచి గంగమ్మలనువేడుకలు పందిర్లు వేస్తూ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించేం దుకు చర్యలుతీసుకుంటున్నారు. దీంతో నేటి నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో సంబరాలు నెలకొన్నాయి. ఆది వారం రాత్రి నాటితో జాతరచాటింపుతో సంబరాలు ప్రారంభమై 10వ తేదీన శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ ఆలయ అధి కారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఏడు గంగమ్మ సారేను ఊరేగింపుగా తీసుకుని వచ్చి ఏడు

మిగతా 2లో

## ఉల్లాసంగా ఉత్సాహంగా టెన్ కే రన్

**ఆధ్యాత్మికతతో పాటు తిరుపతి క్రీడా రాజధానిగా నిలుస్తుంది : శాప్ చైర్మన్**

**క్రమశిక్షణతో మెలగి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని : జిల్లా ఎస్పీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వివైబ్ సంస్థ నిర్వాహ కురాలు సజ్జరాగ వీణ ఆధ్వర్యంలో టెన్ కే రన్ ఉల్లాసం గా ఉత్సాహంగా కొనసాగింది. విద్య, సాంస్కృతిక, ఆధ్యా త్మికతో విరాజిల్లుతున్న తిరుపతి నగరం క్రీడా రాజధానిగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. యువత క్రమ శిక్షణతో మెలిగి డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, యాంటీ నార్కోటిక్స్ పోలీస్ విభాగం "ఈగల్", ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన వి రన్ ఫర్ తిరుపతి కార్య క్రమం శనివారం తారకరామా స్టేడియం నుంచి ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శాప్ చైర్మన్



అనిమిని రవి నాయుడు, జిల్లా ఎస్పీఎల్ సుబ్బారాయుడు, ఎస్వీయు విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ఈగల్ ఎస్పీ నగేష్ పాల్గొని వి రన్ ఫర్ తిరుపతి కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా తారకరామా స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన సభలో శాప్ చైర్మన్ రవి నాయుడు యువతను ఉద్దేశించి మాట్లాడారు. తిరుపతిలో అనేక విద్యాసంస్థలు ఉన్నాయ ని, విద్యార్థులు యువతలో చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిపేందుకు

మిగతా 2లో

## ఏడు గంగమ్మల జాతరకు ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

గంగమ్మలు అమ్మవారికి శారీలను సమర్పిస్తారు. అనంతరం 11వ తేదీ తెల్లవారుజామున ఏడు గంగమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం మూలవిరాట్‌గా కొలువై ఉన్న గంగమ్మకు ప్రత్యేక అభిషేకాది పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం ఏడు గంగమ్మలు మూలవిరాట్ నుంచి బయలుదేరి ఊరేగింపుగా వారి వారి స్థానాల్లో కొలువుతీరి నైనానంద కరంగా భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షం పాత్రలు కావాల్సిందిగా ఏడు గంగమ్మల ఆలయ అర్చకులు చందు స్వామి తెలియజేశారు.



## ఘనంగా అనంతవీధి కుటుంబాల కార్తీక వనభోజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అనంత వీధిలోని కుటుంబ సభ్యులు తిరుపతి రూరల్ రామాపురంలో ఆదివారం కార్తీక వనభోజన మహోత్సవం ఆనందభరితంగా జరుపుకున్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూజలు చేశారు. అనంతరం ఆటపాటలతో ఉత్సాహభరితంగా సాగారు. చివరిగా అనంత వీధి కుటుంబాలు సహబంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంత వీధి వాస్తవ్యులు ఆముదాల తులసీరామ్, అనంత సత్య, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల గిరి, ప్రకాష్, విజయ భాస్కర్, నీలాద్రి, ప్రభాకర్, శ్రీనివాసులు, సతీష్, శేసాద్రి, చెంగయ్య, చిన్న, రమణ పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు మోక్షం లేదా..?

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు పై పడుతున్న నేటికీ కొన్ని గ్రామాలు మౌలిక వసతులు నోచుకోవడం లేదు. కనీస వసతులు అయిన పక్కా రోడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీటి సరఫరా, నివాసయోగ్య మైన ఇల్లు, ప్రయాణానికి సౌకర్యవంతమైన రోడ్లు కల్పనే కరువు అనుకుంటే మృతి చెందిన మృతదేహాలను ఖననం చేయడానికి స్మశాన వాటికలు నోచుకోవడం లేదు.ఎక్కడో ఉన్న స్థలాలో ఖననం చేయడానికి డొంక దారి లేక అస్తవ్యస్తమైన అడ్డదారుల్లో, నేటి వాగుల్లో నారు మడులు వేసిన పొలాల్లో వెళ్ళవలసిన దుర్భిక్ష పరిస్థితి నెలకొంది. ఇందుకు నిదర్శనంగానే పెళ్లకూరు మండలంలోని రావులపాడు పంచాయతి. రావులపాడు పంచాయతీలో సుమారు 170 కుటుంబాలు జీవిస్తున్నాయి. రావులపాడు పంచాయతీలో మృతదేహాలను పూడ్చడానికి స్మశాన వాటికకు దారిలేదు. ఎన్నో పార్టీ నేతలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేల నుండి మంత్రి పదవుల వరకు కొనసాగిన రావులపాడు పంచాయతీలో స్మశాన దారి లేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు స్పందించి స్మశాన వాటికకు దారి చూపాలని ప్రజలు కోరుతున్నారు.



## మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షణ కొనసాగిద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తగా గాండ్ల సాధికారత సమితి రాష్ట్ర సభ్యులుగా కన్నవరం హరిబాబు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రజలు హర్షిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో కాకుండా వివిధ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం సొంత నిధులు వెచ్చించి మొక్కలు అందించడం వస్తుంది. పార్టీలో వార్డ్ పరంగా ప్రజలతోనూ, పార్టీ ముఖ్యుల జన్మదిన వేడుకలకు వారి చేతి గుండా మొక్కలు నాటాడం అలవాటుగా మార్చుకొని నేడు వృక్షాలు పెద్దవి అవుతున్న అతను మాత్రం పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికి మొక్కలు నాటుతూనే ఉన్నారు. హరిబాబు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ఇప్పటికీ మొక్కలు అందిస్తూ. అటు పార్టీ శ్రేణుల ద్వారాను ఇటు ప్రజల తరఫున అభినందన లు తెలుపుతున్నారు.



## జీవ హింస చేయకూడదు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గంటవూర్ వద్ద ఉన్న శ్రీకృష్ణ పిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం వారు ర్యాలీ నిర్వహించారు.నిత్యజీవితంలో ధ్యానం యొక్క అవశ్యకత గురించి ప్రతి ఒక్కరు బోధించారు. జీవహింస చేయకూడదని ప్రజలకు తెలియజేశారు. మాంసాహారాన్ని తినేది వదిలేసి శాఖాహారం తినమని గురువు ప్రతిబోధించాడని శాఖాహారం తినే దానివల్ల జ్ఞానము ఉత్పత్తి అవుతుందని ధ్యానం చేయడం వల్ల దేహబలం బాగుంటుందని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు.

## మినిగురుకులంలో పేరంట్స్ -టీచర్స్ సమావేశం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు గాంధీనగర్‌లో ఉన్న మినీ గురుకుల బాలికల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మేరిప్రియత ఆధ్వర్యంలో పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు, విద్యార్దినులతల్లిదండ్రులు హాజరై విద్యార్థినుల ప్రోగ్రెస్‌ను ప్రభుత్వం అందించిన హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యఅథితి యల్లసిరి గోపాల్ రెడ్డి మినీ గురుకులం పిల్లల ఉన్నతికి తగు సూచనలందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి యస్సి,యస్టి అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటిరవీంద్రబాబు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వారిజమ్మ మెడికల్ ఆఫీసర్ జ్యోతి, మెడికల్‌హెల్త్ సూపర్వైజర్స్ మస్తానయ్య, ఉమ, రొటేరియన్ ఆడిటర్ రామ్మో హనరావు, గూడూరు రెండవపట్టణ పోలీస్‌సిబ్బంది, మినీగురుకులం భోదన, భోదనేతం సిబ్బంధి విద్యార్థునులు మరియు విద్యార్థునుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉల్లాసంగా ఉత్సాహంగా టెన్ కే రన్

(మొదటిపేజీ తరువాయి)

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు టెన్ కె రన్ నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపామన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారాలోకేష్ విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలలో మనమందరం భాగస్వాములు పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవకులుగా నిలవాలని ఆకాంక్షించారు. నేటి యువత వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తద్వారా వారి తల్లిదండ్రులు తమ కళ్ళ ఎదుట పిల్లల జీవితాలు బుగ్గిపాలు చేసుకోవడం చూసి వారిని సన్మార్గంలో నడిపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎస్వీయు విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులు మాట్లాడుతూ యువత విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు వ్యాయామాలు అవసరమన్నారు. వ్యాయామం ద్వారా యువత, విద్యార్థులలో కొత్త ఆలోచనలు రేకెత్తించి నూతన ఆలోచన విధానంతో ముందుకు వెళ్తారన్నారు. ఈగల్ ఎస్పీ నగేష్ "సే టు నో డ్రగ్స్" స్లోగన్ చేస్తూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకునే కార్యక్రమాలు చేపట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షించారు. నిర్వాహకురాలు సజ్జ రాగవీణ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని విధాలుగా రానిస్తూ సమాజానికి కుటుంబానికి అండగా నిలుస్తు న్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారిలో నూతన ఆలోచనలతో మరింత ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుందన్నారు. తారక రామా స్టేడియం వద్ద సభ వేదికలో ముఖ్య అతిధులుతో పాటు రఫిక్ ఫ్రాక్టా తో, బిగ్ బాస్ ఫ్రేమ్ కిరాక్ సీత, నేహా చౌదరిలు నాట్యాలతో, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజె సాంగ్స్, చేపట్టి యువతను ఉర్రూతలూగించారు. సభలో ప్రత్యేకంగా యాంటీ డ్రగ్స్ కోసం ప్రత్యేక టీం ద్వారా యువతుకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిం చారు. సభా ప్రాంగణం నుంచి ప్రారంభమైన వి రన్ ఫర్ తిరుపతి కార్యక్రమం ఎస్వియు రైల్వే బ్రిడ్జి మీదుగా చెర్లోపల్లి క్రాస్ వరకు కొనసాగింది. ఇందులో 10కే రన్, 5కే, 3కే రన్‌లో యువత, క్రీడా కారులు పోలీసులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో టెన్ కె రన్ మొదటి, రెండు, మూడవ స్థానంలో పురుషులు అఫాన్, బ్రహ్మారెడ్డి, అనిల్ కైవసం చేసుకున్నా రు. అలాగే మహిళలలో సమ్రీన్, దేవరకొండ త్రివేణి, క్షీరసాగర రామస్మిత దక్కించుకున్నారు. వారికి తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు, శాప్ చైర్మన్ రవినాయుడు మెడల్స్‌ను, నగదు బహుమతు లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరణి శివ కుమార్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డిఎస్పి వెంకట్ నారాయణ, ఎస్వియు సీఐ రామయ్య, సీఐ రామకిషోర్, కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, డా.మహేంద్ర చౌదరి, కల్చరల్ కోఆర్డినేటర్ డా. పత్తిపాటి వివేక్, అర్బన్ టెక్ తేజా రెడ్డి, తెలుగు యువత రంజిత్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, శంకర యాదవ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.













## దాతల సహకారంతో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ మురళీధర్ నాయుడు దాతృత్వంతో ఆయన మనవడి పేరుతో రూథ్వి సైన్స్ ల్యాబ్‌ని సుమారుగా లక్ష రూపాయల విరాళముతో ఏర్పాటు చేశారు. డాక్టర్ మురళీధర్ నాయుడు ఎంఈఓ కేశవరెడ్డి, తిరుమల, సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి తో కలసి సైన్స్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేశారు. చౌడేపల్లిలో విద్యారంగానికి పాఠశాలకు డాక్టర్ మురళీ తాత పావులూరి మునస్వామి నాయుడు నాన్న పావులూరి శ్రీనివాసులు నాయుడు అప్పట్లో స్థలాన్ని దాతృత్వం వహించారని ఇటీవల ఇతను ప్రకృతి రమణీయమైన పచ్చదనానికి నిలయమైన అందమైన ఉద్యానవనాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారని వైద్య రంగానికి కొన్ని కోట్ల విలువైన స్థలాన్ని బస్టాండ్ దగ్గర గవర్నమెంట్ హాస్పిటల్ కు, దాతృత్వం వహించారని,రక్షణ రంగానికి ఇటీవల నూతనంగా పోలీస్ స్టేషన్‌కు స్థలాన్ని దాతృత్వ వహించిన డాక్టర్ మురళీధర్ నాయుడు అని కొనియాడారు.

చౌడేపల్లి మండలానికి ఎనలేని సేవ చేస్తున్న ఫ్యామిలీ పావులూరు ఫ్యామిలీ అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ నాయుడుని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, ప్రతిమ, విజయలక్ష్మి, సుదర్శన్, సుధాకర్,పూర్ణిమ, పివి శివప్రసాద్ ఉపాధ్యాయులు మురళి, ఈశ్వర్, మధుసూదన్ రెడ్డి, భారతి, శ్రీనివాసన్, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.





## శుభమస్తు లక్కీ డ్రా విజేత ప్రసన్న

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని వివి మహల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్ ఆదివారం లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. శుభమస్తు షాపింగ్ మాల అధినేతలు భయ్యా శ్రీనివాసులు, భయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన లక్కీ డ్రాలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లక్కీ డ్రా నిర్వహించి విజేతను ఎంపిక చేసి విజేత ప్రసన్నకు ఎలక్ట్రికల్ స్కూటర్ ను బహుమతిగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ పెద్ద పండుగలు పెద్ద ఆఫర్లతో శుభమస్తు షాపింగ్ మాల్ తమ కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. రానున్న క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని శుభమస్తులో ప్రత్యేక ఆఫర్లతో పెట్టి ప్రతి వెయ్యి రూపాయలు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి ఒక గిఫ్ట్ కూపన్ ఇస్తున్నారన్నారు. ఈ మేరకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్నారని తెలిపారు. ఇందులో కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి బహుమతి ఇచ్చేందుకు లక్కీ డ్రా నిర్వహించి 40 స్కూటర్లు, రెండు పెద్ద కార్లను ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేకంగా శుభమస్తు షాపింగ్‌మాల్‌లో 101, 102 ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద పండుగలకు పెద్ద పెద్ద బహుమతులు అందించేందుకు రానున్న క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగలను ప్రజలందరూ వినియోగించుకొని శుభమస్తు బహుమతులను గెలుచుకోవాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిని షాపింగ్ మాల్ మేనేజర్ ఘనంగా సత్కరించి సేవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ మునిశంకర్, వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎనలేనిది : డీఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో నాటి నుంచి నేటి వరకు బ్రాహ్మణుల పాత్ర ఎనలేనిదని డిఎస్పీ రమణకుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆద్వర్యంలో గూడూరు రెండో పట్టణంలోని మంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ముఖ్యఅతిథిగా డిఎస్పీ పాల్గొని బ్రాహ్మణుల అంకిత భావం పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షులు యరుగుడిపాటి చలపతిరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది, గౌరవ అధ్యక్షులుగా యరగుడిపాటి చలపతిరావు, అధ్యక్షులుగా అని మేళ శివ కుమార్, సెక్రటరీగా చిట్టమూరు శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా విద్య లలిత, కమిటీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గూడూరు శాఖ అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, సిహెచ్ శ్రీనివాస రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు తల్లితండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటాలో మెగా టీచర్స్ డే సమావేశం జరుపుకొన్న కృష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ఈ సమావేశంలో విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామపెద్దలు పాల్గొని విద్యార్థుల ప్రగతిని సమీక్షించుకొన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయులు లలిత విద్యార్థుల ప్రగతినివేదికతో పాటు వివిధ విద్యావిషయాలపై చర్చజరిపి రంగవల్లిలో పాల్గొన్న తల్లులకు, టగ్ ఆఫ్ వార్ ఆటలో పాల్గొన్న తండ్రులకు బహుమతులిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమామానికి సచివాలయ సిబ్బంది, ఉమెన్ పోలిస్ సైబర్ నేరాలు, బాల్యవివాహాలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. గ్రామ పెద్దలు మూర్తి, కమిటీ సభ్యులు పాల్గొని సూచనలు విద్యార్థులకు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, విద్యార్థుల ఉపన్యాసాలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఐస్ క్రీం షాప్ దగ్ధం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తూపిలి పాలెం గ్రామంలో షేక్ లతీఫ్‌కు చెందిన ఐస్ క్రీమ్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం దగ్ధమైనది. దీంతో షాప్‌లో ఉన్న రెండు ఫ్రిడ్జ్‌లు, ఐస్క్రీమ్ యూనిట్, కంప్యూటర్, సిసి కెమెరా, ఫర్నిచర్, కిరాణా సామాన్లు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైనట్లు షాపు యజమాని తెలిపారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే తనకు రూ.7లక్షలు నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తూపిలిపాలెంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి ప్రమాదాల సంభవిస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు. కేవలం విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన షార్ట్ సర్క్యూట్ వల్ల లతీఫ్ తీవ్రత నష్టపోయాడు, బాధితుడికి నష్ట పరిహారం అందించాలని జమీన్ కొత్త పాలెం ఉపసర్పంచ్ ఎం కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. విధులు పట్ల నిర్లక్ష్య వైఖరిగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కిరణ్ కుమార్ రెడ్డి ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్‌కి విజ్ఞప్తి చేస్తున్నారు.





## 'వెలుగుపూల కోసం' పుస్తకావిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అధ్యాపకుడు, కవి, డాక్టర్ ఎస్పి. రమేష్ కుమార్ కవిత్వం సమాజాన్ని మేల్కొలిపే మంచిని గెలుతోందని వక్తలు ఉద్ఘాటించారు. విశ్వ శ్రీసాహితీ సామాఖ్య అధ్వర్యంలో ఆదివారం బైరాగిపట్టెడలోని ఛాంబర్ అఫ్ కామర్స్ కార్యాలయంలో వెలుగు పూల కోసం పుస్తకం ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిశ్శ్రీ అధ్యక్షుడు ఆచార్య గార్లపాటి దామోదరం నాయుడు, ఆత్మీయ అతిథిగా విశ్రాంత అధ్యాపకుడు, తమటం రామచంద్రారెడ్డి హాజరై వెలుగు పూల కోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాభై కవితలు ఉన్న ఈ పుస్తకంలో వస్తు వైవిధ్యం ఉందన్నారు. రైతులను గురువులను, ప్రకృతితో పాటు అనేక అంశాలను కవి బలమైన భావాలతో కవిత్వీకరించారని తెలిపారు. రవి కుమార్తె ఈ కవితలకు భావ స్ఫోరకమైన చిత్రాలు గీయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శతావధాని అముదాల మురళి పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, పి.మల్లేశ్వరరావు, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, రచయిత రమేష్ కుమార్, సాహితీ వేత్తలు సాకం నాగరాజు, వాకా ప్రసాద్, పేరూరు బాలసుబ్రమణ్యం, తోట వేంకటేశ్వర్లు, తిరువాయ్ పాటి రాజగోపాల్, మౌని, జీఎస్, ప్రసాద్, పలువురు అధ్యాపకులు, సాహితీ వేతలు పాల్గొన్నారు.




# భూ ఆక్రమణదారుల నుంచి పేదల భూములు కాపాడాలి

### ఎమ్మెల్యేకి జనసేన పార్టీ నాయకుల వినతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భూస్వాముల ఆక్రమణల్లో ఉన్న పేదల భూములకు విముక్తి కల్పించాలని జనసేన పార్టీ నాయకులుఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగ చంద్రశేఖర్ ఆద్వర్యంలో ఎంఎల్ఏను కలసి వినతి పత్రం అందచేశారు. ప్రధానంగా చిల్లకూరు, కోట మండలాల్లో పేదల భూములతో పాటు ప్రభుత్వ భూములు వైసిపి నాయకుల ఆక్రమణలో ఉన్నాయని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏని జనసేన నాయకులు కోరారు. గత ప్రభుత్వ హయంలో చిల్లకూరు మండలంలోని ఏరూరు, కడివేడు, ఓడూరు, బూధనం, నెలబల్లి రెట్టపల్లి పంచాయతీల్లో ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని అలాగే కోట మండలం కేశవరం గ్రామంలో నిరుపేదల భూములను వైసిపి నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదని తెలిపారు. కేశవరం గ్రామంలోని వైసిపి నాయకులు పేదలపై దౌర్జన్యం చేసి లాక్కోవడమే కాకుండా ఆ భూములపై బ్యాంక్ రుణాలు తీసుకుని అనుభవిస్తున్నారని దీనిపై పూర్తి విచారణ చేసి పేదలకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏర్పాటై ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంఎల్ఏను జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. పలు గ్రామాల్లో మురుగు నీటి వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, కొండాగుంట ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు స్పందించిన ఎంఎల్ఏ సునీల్ కుమార్ పరిశ్రమ యాజమాన్యాలతో మాట్లాడి స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని అలాగే అన్యాక్రాంతమైన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీన చేసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓసీ మోహన్, గూడూరు మండల, కోట, వాకాడు మండలాల అధ్యక్షులు పొలిచర్ల భాస్కర్, దామవరపు బాలసుబ్రమణ్యం, రౌతు శివ కుమార్, పట్టణ, చిల్లకూరు మండల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు నవీన్ రాజు, సాయి కిరణ్, సనత్, మహేష్, మనోజ్, కార్తీక్, సునీల్, శివాజీ, వెంకయ్య, గురు, రవి, లీగల్ సెల్ సభ్యులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



### రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో
## వైసీపీ నాయకులను అరెస్టు చేయాలి
### తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 2019 నుండి 24 వరకు వైసిపి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పెద్దఎత్తున జగన్మోహన్ రెడ్డి అండతో ద్వారం పూడి సోదరులు ఆధ్వర్యంలో కాకినాడ పోర్టును రేషన్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు తరలించుకోవడం కరెక్ట్ కాదని తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడలో ద్వారంపూడి సోదరులు. విజయసాయిరెడ్డి అల్లుడు, వైవి సుబ్బారెడ్డి కుమారుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండతో సుమారు 5వేల కోట్ల రూపాయలు విలువచేసే రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు అక్రమంగా తరలించి అమ్ముకోవడం జరిగింది. 4,500 కోట్ల రూపాయలు విలువ చేసే కాకినాడ పోర్టును వెంకటేశ్వరరావుపై గన్ను పెట్టి బెదిరించి 459 కోట్ల రూపాయలకి కొట్టేయడం వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. పోర్టులో వేలాది ఎకరాలను విజయసాయిరెడ్డి అల్లుడు అరబిందో ఫార్మసికి చెందిన శరత్ చంద్రారెడ్డి. వైవి.సుబ్బారెడ్డి అల్లుడు విక్రాంత్‌రెడ్డి రూ.12కోట్లకే కొట్టేయడం వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అని తెలిపారు.



## ప్రభుత్వం విప్ ఘనంగా సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

మండలంలోని సీడీ కండ్రిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓంశక్తి ఆలయాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్‌ను బెంగళూరు చెందిన బాలాజీ యాదవ్, శ్రీరాములు, దాసరి గణేష్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జగన్నాథం, బీగాల రమేష్, నాగేశ్వర రాజు, చంద్రమౌళి, కృపా రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గూడూరుకు అన్ని చోట్ల గుర్తింపు తెద్దాం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణానికి అన్ని విధాలుగా గుర్తింపు తెచ్చే కార్యక్రమాలకు తన సహకారం ఎపుడూ ఉంటుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గూడూరు శ్రీ కృష్ణదాస్ మఠం వీధిలో ఉన్న రోటరీ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. రోటరీ ఆద్వర్యంలో గూడూరు పట్టణంలోకి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకి వీధులు తెలిపే నామ పలకాలను ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోకి వచ్చే బయట ప్రాంతాల వారికి ఉపయుక్తంగా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేయడం వలన ఇబ్బందులు తప్పుతాయని ఇది మంచి పరిణామం అన్నారు. గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకి ఎన్నో సేవా కార్యక్రమం చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు వీధుల నేమ్‌బోర్డ్స్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు మున్సిపల్ కమిషనర్ సహకారంతో పట్టణంలో సామాజిక కార్యక్రమాలకు తమ సహకారం ఎపుడూ ఉంటుందన్నారు.

భవిష్యత్తులో గూడూరు పట్టణానికి శాసనసభ్యులు సహకారంతో మరెన్నో సేవ కార్యక్రమాలు చేసే దానికి మా రోటరీ క్లబ్ సభ్యులు ఎప్పుడూ ముందుంటావని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ గూడూరు శాసన సభ్యుల సహకారంతో గూడూరు పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటేరియన్స్ దశరథ రామిరెడ్డి, పిడిజి మునిగిరీష్ , సెక్రటరీ జిజి నాయుడు, ప్రోగ్రాం చైర్మన్ నాగ సునీల్, ప్రోగ్రాం ట్రెజరర్ సురేష్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు బిల్లు చెంచు రామయ్య, ఇజ్రాయిల్‌కుమార్, రహీం, పట్టణ సీఐ శేఖర్‌బాబు, నేమ్ బోర్డ్స్ స్పాన్సర్స్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# అన్నమయ్య సాంఘిక సమానత్వానికి ప్రతీక : ఎమ్మెల్యే ఆకేపాటి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య సమాజంలో సాంఘిక సమానత్వానికి ప్రతీకగా నిలిచే రచనలు చేశారని, ఆయన వారసులుగా భావించి ప్రతి ఏటా అన్నమయ్య కాలిబాట మార్గంలో తిరుమలకు గోవింద మాలలు ధరించి వేలాదిమంది పాదయాత్రగా శ్రీవారిని దర్శించుకుంటున్నామని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం రేణిగుంట–కడప మార్గంలోని కుక్కలదొడ్డి వద్ద సాగుతున్న పాదయాత్రలో భాగంగా



ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. గత 22 సంవత్సరాలుగా అన్నమయ్య తిరుమలకు నడిచిన కాలిమార్గం అభివృద్ధి చేయాలని కోరుతూ పాదయాత్ర చేస్తున్నామన్నారు. అన్నమయ్య తిరుమల శ్రీవారికి స్వరార్చన చేశారని, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజంపేటలోని తాళ్లపాక గ్రామం సమీపంలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికైనా అన్నమయ్య నడయాడిన ప్రాంత వాసుల కోరిక మేరకు అన్నమయ్య కాలిబాటను టీటీడీ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇన్ని వేలమంది ఇన్నేళ్లుగా భక్తి భావంతో గోవింద మాలలు ధరించి అన్నమయ్య కాలిబాట ద్వారా తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్నారని, వారికి టీటీడీ సరైన వసతులతో దర్శన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో రాజంపేట ఎమ్మెల్యే తో పాటు రాజంపేట వైసిపి బాధ్యులు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆకేపాటి సాయిభరత్ రెడ్డి, కడప మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఆకేపాటి అమర్నాథరెడ్డి మనువడు హేమ రాఘవరెడ్డి, సాయి అఖిల్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు దాసరి పెంచలయ్య, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి గాలిశెట్టి శంకరయ్య, ఆకేపాడు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పిలుపునిచ్చారు. మండలంలోని మొండి వెంగనపల్లి గ్రామంలో జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. సభ్యత్వ నమోదును ఉద్దేశించి ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వంద రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వ నమోదును చేపించుకోవాలని కోరారు. తద్వారా తెలుగుదేశం పార్టీ నుండి కార్యకర్తలకు అనేక రకాల ప్రయోజనాలు చేకూరనున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి కార్యకర్తలను ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభించిందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని కోరారు. అనంతరం టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య ప్రభుత్వ విప్ థామస్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా బోయకొండ

### – భక్తులకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు–ఈ.ఓ ఏకాంబరం

చౌడేపల్లి మేజర్ న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది.కార్తీకమాస అనంతరం వచ్చిన ఆదివారంతో ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధి కంగా వచ్చారు, భక్తులు ఉదయం నుండి క్యూలైన్ల లో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలిం చారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారి బలిపీఠము వద్ద జంతు బలులను, అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు. కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్మాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని, ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలని సూచించడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం, సుధాకర్ రెడ్డి, మణి తదితరులు ఉన్నారు.





# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ కే నరసింహమూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మ జాతర భక్తితత్వంతో నిర్వహించు కోవాలని మద్యం సేవించి రచ్చులు. అల్లర్లు సృష్టించడం. ఈ టీజింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి డిఎస్పి ఎన్వీఎస్ మూర్తి హెచ్చరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు గంగమ్మలు జాతరకు 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని. గంగమ్మలు కమిటీలు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో గంగ జాతర నిర్వహించుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు జాతర కు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఎన్వీఎస్ మూర్తి పోలీస్ అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ప్రత్యేకమైన ఏడు గంగమ్మ జాతర నిర్వహించడం రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో గంగ జాతరకు తీసుకోవాల్సిన పటిష్టమైన బందోబస్తు చర్యలపై చర్చించారు. ఏడు గంగమ్మ జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని. నలుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సహా 300 మంది పోలీసులుతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



ఏడు గంగమ్మల జాతర కమిటీలు తమ తమ గంగమ్మలు వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలని. అయితే డిజె సౌండ్ సిస్టంకు ఇతర డ్యాన్సులు వంటి అశీల కార్యక్రమాలకు అనుమతి లేదని తెలిపారు. ప్రతి గంగమ్మ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని అక్కడ ఏదైనా గొడవలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడతామని తెలిపారు. జాతర సందర్భంగా ఎవరైనా సరే మద్యం తాగి అల్లర్లు కు పాల్పడడం. రెచ్చగొట్టడం. ఈ టీజింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గంగమ్మ లను దర్శించుకుని సంప్రదాయ పద్ధతిలో జాతరను వైభవంగా జరుపుకోవాలని కోరారు. పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు. ఈ విలేకరులు సమావేశంలో వన్టౌన్ సిఐ గోపి. టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు. రూరల్ సీఐ రవీందర్ నాయక్. బుచ్చి నాయుడు కండ్రిగ సర్కిల్ సీఐ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఏకాదశి రుద్ర పారాయణం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** తమిళనాడు శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో పంచభూత స్థలాలైన కంచి పృథ్వీ లింగం, జంబుకేశ్వర జల లింగం, తిరువన్నామలై తేజోలింగం, చిదంబరం ఆకాశ లింగం దేవాలయంలో ఏకాదశి రుద్ర పారాయణం చేస్తూ ఆఖరి రోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సుమారు 1000 మంది భక్తులతో ఏకాదశి రుద్ర పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి దేవస్థానం ప్రాంగణంలో బ్రహ్మ గుడి వద్ద ఆలయ కార్యనిర్వాణా అధికారి బాపిరెడ్డి సహకారంతో జరిగింది. ముందుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏకాదశి రుద్ర పారాయణ పఠించారు. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి పట్టణం నుంచి అశేష భక్త జనం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ప్రెసిడెంట్ బాపిరాజు. తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ అమర్నాథ్. శ్రీకాళహస్తి సమితి కన్వీనర్ పాండురంగయ్య. శెట్టి బాబా భక్తులు పాల్గొన్నారు.



# అడవిని దోచుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై
# విజిలెన్స్ విచారణ జరిపించాలి

**- టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మాజీ అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన 2019 నుండి 2024 మధ్య వైకాపా హయాంలో చిత్తూరు జిల్లా అటవీ శాఖలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన, అవినీతి ఆక్రమాలు, అటవీ భూముల ఆక్రమణ ,నిధుల స్వాహా, అక్రమ మైనింగ్, అనుమతి లేకుండా రోడ్ల నిర్మాణం, అటవీ భూములు స్వాధీనం వంటి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలకు అప్పటి డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి సహకరించారని, వీరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని వీరికి అప్పటి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూర్తి సహకారం ,సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి ని మూడు రేంజ్ లకి ఇన్చార్జిగా నియమించడం ద్వారా అక్రమాలకు ఊతమిస్తుందని ఏదేచ్ఛగా దోపిడీకి పాల్పడ్డారు. ఇటువంటి చర్యలకు కిందిస్థాయి సిబ్బంది ససేమిరా అన్నప్పటికీ కూడా సిబ్బందిని బెదిరించి భయపెట్టి వీరు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు.ఇందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలు ఉండటంతో కిందిస్థాయి సిబ్బందిని బెదిరించి భయపెట్టి మీ పరిస్థితి దారుణంగా ఉంటుందని,పెద్ద ఎత్తున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వంత పాడారు. జిల్లా అటవీ శాఖ అధికారిగా ఉంటున్న డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి అటవీ ప్రాంతంలో దురాక్రమములు చేస్తుంటే అడ్డుకోవాల్సింది పోయి, అక్రమార్కులతో చేతులు కలిపి వాళ్లకి వంత పాడారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, స్వాహా చేసి, లూటీ చేశారు. మీరు చేసిన అక్రమాలు,నిధులు దుర్వినియోగం కొన్నింటిని ప్రజల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం తీసుకొస్తున్నాం. ప్రధానంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గమైన పుంగనూరు రేంజ్ లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరిగిందని , అటవీ ప్రాంతంలో అక్రమంగా కనీసం అటవీ శాఖ అనుమతులు లేకుండా దౌర్జన్యంగా, గ్రావెల్ రోడ్లు, ఎంక్రోచ్మెంట్స్ ,అటవీ భూముల స్వాహా, కబ్జా గత ఐదు సంవత్సరాలలో యదేచ్చగా జరిగిందని నియోజకవర్గంలో రిజర్వ్ ఫారెస్ట్ లో దాదాపు ఎనిమిది అక్రమ రోడ్లు అటవీ ప్రాంతంలో వేయడం జరిగిందని, ఈ అటవీ ప్రాంతంలో వేసిన రోడ్లకు సంబంధించి హైకోర్టులో కూడా కేసులు దాఖలు అయి ఉన్నాయని, పైగా పుంగనూరు రేంజ్‌కి సంబంధించి పలు ప్రభుత్వ రికార్డులు మాయమయ్యాయని, వాహనాలు, ఫర్నిచర్ కూడా మాయమైనట్టు తెలుస్తుందని వైకాపా కార్యకర్తలకు మేలు చేకూర్చడం కోసం, రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ రోడ్డు నిర్మాణాలు జరిపి ఉన్నారని, తమకున్న సమాచారం మేరకు దాదాపు 30 పైగా అక్రమ బీటీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సిమెంట్ రోడ్లు,అక్రమంగా అటవీ ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మించి ఉన్నారని విలువైనటువంటి అటవీ భూమిని, అడవిని ధ్వంసం చేసి ఉన్నారని, పైగా పుంగనూరు రేంజ్ లోని దుర్గం కొండ వద్ద అక్రమంగా గాలిగోపురం, కళ్యాణ మండపం, మరికొన్ని అక్రమ నిర్మాణాలు అటవీ ప్రాంతంలో చేపట్టారని, ఇది ఇలా ఉండగా బెంగళూరు టు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే లో బంగారుపాల్యం మండలం లో చెట్లను తొలగించడం కోసం నేషనల్ హైవే పనులు చేపట్టేటువంటి, కాంట్రాక్టర్ దాదాపు 27 లక్షల రూపాయలు అప్పటి డీఎఫ్ఓకి ఖాతాకి చెల్లించడం జరిగిందని . కానీ ఈ చెట్లను సంబంధిత నేషనల్ హైవే రోడ్డు పనులు నిర్మించే కాంట్రాక్టర్ తన సొంత ఖర్చులతో చెట్లను తొలగించడం జరిగిందని . కానీ ఈ యొక్క 27 లక్షలను అప్పటి డిఎఫ్ఓ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇద్దరు కుమ్మక్కై 27 లక్షలని తమ సొంత జేబులోకి మళ్లించుకున్నారని, పైగా ఈ రహదారిలో తొలగించినటువంటి చెట్లను కూడా తగిన రీతిలో భద్రపరచలేదు. ఇందులో ఉన్నటువంటి ఎర్రచందనం దుంగలను కూడా పక్కదారి పట్టించారని, 27 లక్షలను అప్పటి డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు కొందరు కలిసి స్వాహా చేశారని, అంతేకాకుండా ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి నగర వనం నిర్మాణం పనులలో, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగిందని పనులు చేయనప్పటికీ కూడా చేసినట్లు బిల్లులు చేసుకుని స్వాహా చేసి ఉన్నారని, ప్రధానంగా చిత్తూరు నగర వనంలోని సంతపేటలో 2.2 కిలోమీటర్లు రోడ్డు వేయవలసి ఉండగా కేవలం 1.5 కిలోమీటర్ల రోడ్డు వేసి, 2.2 కిలోమీటర్లు గా వేసినట్టు రికార్డు చేసి నిధులను స్వాహా చేసి ఉన్నారని, 20 19 నుండి 2024 వరకు అప్పటి డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలు జరిగి ఉన్నాయని ఇందులో ఉద్దేశ పూర్వ కమైనటువంటి కుట్ర దాగి ఉందని నిజం తేలాలంటే సిబిసిఐడి చే కానీ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్‌చే గాని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# గుంతలమయంగా రోడ్లు ...ప్రయాణికుల పాట్లు..

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు
- అధ్వానంగా మారిన రోడ్లకు మోక్షమెప్పుడో..?
- వర్షమొస్తే చెరువును తలపిస్తున్న వైనం
- - పట్టించుకోని అధికారులు



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు నుంచి గాంధీ పార్క్ వద్ద వరకు రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రోడ్లపై గుంతలతో నానా అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ఆ గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదా లకు గురవుతున్నారు.నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు నుంచి గాంధీ పార్క్ వరకు రహదారులు గుంతల మాయంగా మారి అధ్వానంగా మారాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెల కొందని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధ్వానంగా తయారైన రహదారులకు మోక్షం ఎప్పుడోనని నాయుడుపేట మండల ప్రజలు పేర్కొం టున్నారు. నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు పాత ట్రెజరీ రహదారి నుంచి గాంధీ పార్క్ వద్ద వరకు వెళ్లే రహదారి అధ్వా నంగా మా రింది. ఇటీవల కురిసిన వర్షాలకు మరి అద్వానంగా మారి గుంతలు పడి ద్విచక్ర వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధి కారులు పట్టించుకోవడంలేదని ఆయా ప్రజలు వాపోతున్నారు. ఆర్అండ్‌బి రోడ్లపై ఉన్న గుంతలను కనీసం పూడ్చుకపోవడంతో వర్షం కురిసిన ప్పుడు ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గుంతలు పూడ్చుకపోవడం, మార్జిన్లు పెంచకపోవడవంతో ప్రయాణం నరకప్రాయంగా ఉందని నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు నుంచి గాంధీ పార్క్ వద్ద రోడ్డులో ప్రయాణించేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చుకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘ టనలు ఉన్నాయి. అధికారులు కనీసం గుంతలైనా పూడ్చాలి. రోడ్లకు మరమ్మతులు చేసేలా ఉన్నతాధికారులు, ఆర్అండ్‌బి అధికారులు .తక్ష ణమే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అధికారుల నపిర్లక్ష్య వైఖరిపై ఆందోళన ఉదృతం చేస్తామని ఎస్‌డబ్యుఎఫ్ రీజనల్ అధ్యక్షులు మల్లిఖార్జున్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు డిపో ఎదుట ఎస్‌డబ్యుఎఫ్ ఆద్వర్యంలో అక్రమ సస్పెండ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రీజనల్ అధ్యక్షులు డి మల్లికార్జున్ మాట్లాడుతూ ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి 1/2019 సర్కులర్ ప్రకారం అక్రమ సస్పెన్స్ లను రద్దుచేసి కండక్టర్, డ్రైవర్లను విధులలోకి తీసుకోవాలని లేని పక్షంలో రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సిఐటియు అనుబంధ ప్రజా సంఘాలను కలుపుకొని, ఎస్డబ్ల్యూఎఫ్ సభ్యులు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డబ్ల్యూఎఫ్ సీనియర్ నాయకులు ఎం శేషయ్య, సిహెచ్ రాము జిఎస్ మన్యం పి కిరణ్ రఘురాం ఎస్. ఎస్.వి.కృష్ణ. కే.సుబ్రహ్మణ్యం, రమణయ్య, జి.వినీల ఎం.ఎస్. వాసులు, నజీరుద్దీన్, భాస్కర్, కృష్ణయ్య, భాష, సీనయ్య, సి.ఐ.టి.యు నాయకులు ఎస్. సురేష్, ప్రసాద్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగులు అన్నదానం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం కపిల్ తీర్థం వద్ద అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి ఇసిసీ అధ్యక్ష కార్యదర్శులు పి విజయ భాస్కర్, కాధన్వంత్ కుమార్ మాట్లాడుతూ కార్తీకమాసం సంధర్భంగా భక్తులకు పేదలకు అన్నదానం చేపట్టామని తెలిపారు. తమ బ్యాంకు ఉద్యోగులు సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని, గత ఏడు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిసన్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజలందరికి వివిధ ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలందరు బ్యాంకు ఖాతాలను పొంది బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు భాస్కర్, జనార్ధన్, సుమలత, రేష్మ, నిర్మల, వెంకట లక్ష్మి, మహేష్, కేశవరెడ్డి, యజ్ఞేష్ బాబు, నట్రాజ, పవన్, లక్ష్మీపతి, శంకర్రావు, నందగోపాల్, ఇతర బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు, పేదలకు సరుకులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ 156 నెలలుగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువతరం సేవా సమితి అధ్యక్షులు యువతరం నాని పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు. పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మునీర్ బాషా యువతరం సేవా సమితి అధ్యక్షులు యువతరం నానికి ఘనంగా సత్కరించి తమ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మునీర్ బాషా, యువతరం సేవా సమితి అధ్యక్షులు యువతరం నానిలు మాట్లాడుతూ గత 156 నెలలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హార్స సంస్థకు యువతరం సేవా సంస్థ అధ్యక్షులు యువతరం నాని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, హెల్పింగ్ హాండ్స్ సంస్థ అడుగుజాడల్లోని తాము నడుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు పేదలకు నిత్వసరకులు అందజేస్తున్న హెల్పింగ్ సెంటర్ సేవలను కొనియాడారు ,ఎవరు ఎటువంటి సేవ చేసినా పేదరికం నిర్మూలించడమే ముఖ్య లక్షణంగా సేవలు కొనసాగించాలని, పేదలను ఆదుకునే విధంగా దాతలు ముందుకు వచ్చి ప్రతి ఒక్కరు వారి వంతు సేవగా పేదలకు ప్రత్యేక ప్రతిభవంతులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాముఖ్య అతిథులుగా యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొని వారి చేతుల మీదుగా దివ్యాంగులకు నిత్యావసర సగటు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాది రాజేశ్వరరావు, బాబా ఫరీద్, పుణ్యం ఢిల్లీ కుమార్, హెల్పింగ్ హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల కలయిక...



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** సాధారణంగా పూర్వ విద్యార్థుల కలయిక పదవ తరగతిలో విద్యార్థులు ప్రాంతీయంగా కలుస్తూ పరిచయం చేసుకుంటూ తన స్కూల్లో జరిగినటువంటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. అయితే ఇక్కడ శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల తిరుపతి నందు 2001బి04 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థులు ఆదివారం దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉంది. ఈ సందర్భంగా ఎస్వీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉందని, 20 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో నలుమూలల నుండి వచ్చిన తన స్నేహితులు చూడడం మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కలయిక ఇలాగే కొనసాగించి అప్పుడప్పుడు కలుసుకోవాలని అందరూ అభిప్రాయపడ్డారు. అనంతరం కళాశాల, హాస్టల్లో సందర్శించి పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.



## బాలుకి ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు. కవి. రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాల సుబ్ర మణ్యం కు అంతర్జాల వేదిక. దరఖాస్తు ఆధారంగా బహుముఖ ప్రజ్ఞను అభినందిస్తూ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకులు 'ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అంతర్జాలం ద్వారా పంపించారు. వినూత్న కళాత్మక బోధన. సాహిత్యం సేవలకు గాను ఈ అవార్డును అందిస్తున్నట్టు బాలు తెలియ చేశారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## జనసేన పార్టీలోకి పలువురి చేరికలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా సమక్షంలో శ్రీకాళహస్తి పట్టణం 17 వార్డ్ మాజీ కౌన్సిలర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో 15 మంది జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీమతి వినుత కోటా పట్టణం పార్టీ కేంద్ర కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ లాయర్ కెవి రమణ. దావల సుబ్రమణయం, రామ చంద్ర యాదవ్, సుబ్రమణయం, వెంకటయ్య, రవి పట్టణం వివిధ వార్డులు నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు తోట గణేష్. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతి రామ్, గరిక సురేష్, వెంకటకటరమణ యాదవ్, దుమ్ము రాయల్, నాయకులు పాల్గొన్నారు.

## సైనికుల సంక్షేమమే మాధ్యేయం : జిల్లా సైనిక సంక్షేమ అధికారి




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జిల్లాలో సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి సమస్యల పరిష్కారం కోసం తప్పక పని చేస్తామని జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి కె.వి.రాఘవులు పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం గంగవరంలో నూతనంగా నిర్మించిన మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు పయని ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘసభ్యులు లేవనెత్తిన పలు సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. వీటిలో గుర్తింపు కార్డుల జారీ, ఇంటి పన్ను మినహాయింపు, కార్యాలయ భవనానికి స్థలం కేటాయింపు, లిక్కర్ పై ట్యాక్స్ తగ్గింపు, మాజీ సైనికులకు భూ కేటాయింపు తదితర అనేక సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ నిధి కొరకు విరాళాల సేకరణ కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి గిరిధర్, ఏపీ ఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతియాదవ్, వెల్ఫేర్ ఆర్గనైజర్ వినాయకరెడ్డి, పలువురు మాజీ సైనికులు, ఎన్జీఓ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూటికోసం కోటి విద్యలు - పసి తనం లోనే యాచక వృత్తిలోకి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో దిగువపల్లి గ్రామపంచాయతీలో వెలసివున్న ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం పరిధిలో రానురాను యాచకుల సంఖ్య పెరిగిపోతుంది. యాచకులు ఈ మధ్య కొత్తట్రెండ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ మధ్య చిన్నపిల్లలకు శరీరమంతా వెండిపూత పూసి గాంధీ వేషం వేయించి, చదువుకోవాల్సిన బాల్యంలో యాచక వృత్తిని అలవర్చుతున్నారు. ఈ విషయం పైన ఇటు ఆలయ అధికారులు, అటు విద్యాశాఖ అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని యాత్రికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ విప్ థామస్‌ను సన్మానించిన జర్నలిస్టులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ ను వెదురుకుప్పం మండలంలోని సీనియర్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించి సత్కరించారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో జర్నలిస్టులు ఆదివారంఎమ్మెల్యేను కలిసి అభినందించారు. ప్రభుత్వ విప్ ను సన్మానించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, పుల్లూరు రఘునాథరెడ్డి, చిల్ల గోవిందస్వామి, మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, జయచంద్రారెడ్డిలు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ విప్

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, పభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. కార్వేటినగరం మండలం టీ కేయంపేట పంచాయతీ రాజుల కండ్రిగ గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షలతో సిమెంట్ రోడ్డు ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మంజూరైన పనులన్నీ త్వరగా పూర్తిచేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం సర్వ నాశనం అయిందని, రాష్ట్ర 30 సంవత్సరాలు వెనుకబడిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్వేటి నగరం మండలం గత ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చిందని మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు, నియోజకవర్గంలో పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు అయితే, గ్రామం, మండలం, నియోజకవర్గ అభివృద్ధి, అనంతరం విప్ నాయకులు



కార్యకర్తలు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ గోవిందమ్మ గోవిందస్వామి చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, బిగాల రమేష్, రవి యాదవ్, రవికుమార్ దాసరి గణేష్, రవిరాజు, సోమశేఖర్, సోము యాదవ్, దామోదరం చంద్రమౌళి, హేమంత్ కుమార్, వాసుదేవ రెడ్డి అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, సందని, పరంధం పాల్గొన్నారు.

# విద్యార్థులకు భగవద్గీత కంఠస్థం పోటీలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** గీతా జయంతి సందర్భంగా హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం భగవద్గీత కంఠస్థం పోటీలు జరిగాయి. 700 శ్లోకాలు కంఠస్థం వచ్చిన వారిలో రెండు కేటగిరీలలో అనగా 18 సంవత్సరాల వారు ఒక కేటగిరి, 18 సంవత్సరాల పైవారు రెండవ కేటగిరి గాను, 6వ అధ్యాయం ఆత్మ సంయమా మయోగంలో 6, 7 తరగతి ఒక కేటగిరి గాను, 8,9 తరగతులు రెండవ కేటగిరి గాను పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు టిటిడి విద్యాసంస్థలు, తిరుపతిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి 139 మంది విద్యార్థులు హాజరయ్యారు. 6 – 7 తరగతులకు సంబంధించి ప్రథమ విజేత కె.స్వాతి, ద్వితీయ విజేత కె.భూమి, తృతీయ విజేతగా కె.సహస్ర నిలవగా, 8–9 తరగతులకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కె.నందిని, కె.నాగమల్లీశ్వరి, ఎం.వైష్ణవి కైవసం చేసుకోగా, 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా కె.వి.లక్ష్మీదేవి, ఎం.ఎస్.జ్యోతి, పి.హేమ వెంకట నారాయణ నిలువగా, 18 సంవత్సరాలు లోపు విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా కె.పి.శ్రీముకుంద, జీ.జీవన్ శ్రీనివాస్, ఎం.నీరజ వర్ధన్ నిలిచారు. విజేతలకు ఈ నెల 11వ తేదీ సాయంత్రం తిరుపతి అన్నమాచార్య కళా మందిరంలో బహుమతులను ప్రదానం చేయనున్నారు.

## కావమ్మ అమ్మవారికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం డిసెంబర్ నెల 10.11వతేదీ జరుగు ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా ఆదివారం చాటింపు సందర్భంగా పట్టణంలో పూసల వీధి మూడవ గంగమ్మ కావమ్మ అమ్మవారి తెట్టురాయికి విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పాలు పెరుగు తేనె పసుపు కుంకుమ గంధం పన్నీరు వంటి సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని మహిళా భక్తులు విచ్చేసి దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరరావు జె పవర్, జనార్దన్ రావు జె పవర్,శివాజీ, నరేంద్ర, సుకుమార్,జలగం ముని, శ్రీనివాసులు, భరత్,గోవిందు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 105 లీటర్ల నాటు సారా స్వాధీనం.. ఒకరి అరెస్టు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పాలసముద్రం మండలంలో 105 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేశారు. చిత్తూరు డివిజన్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్. శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు ఎన్ఫోసిమెంటు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలసముద్రం మండలంలోని అయ్యవారి కండ్రిగ అలియాస్ నరసింహపురం. గ్రామములో నాటు సారాయి అమ్ముచున్న కంచి పాండురంగన్ వయసు.35.సంవత్సరములు.తండ్రి చిన్నపయాన్. నివాసం నరసింహపురం, అయ్యవారి కండ్రిగ గ్రామం పాలసముద్రం మండలం చిత్తూరు జిల్లా అతని వద్ద 105 లీటర్లు నాటు సారాయి కలిగి ఉన్నందుకు సదరు వ్యక్తిని అరెస్టు చేసి తదుపరి చర్య నిమిత్తము కార్వేటినగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు అప్పగించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై గ్రామాలలో నాటు సారాయి తయారీ, నాటు సారాయి అమ్మకాలు, నాటు సారాయి కలిగి ఉండుట చట్ట రీత్యా నేరమని తెలిపినారు. పై దాడులలో ఎన్ఫోర్స్ మెంట్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ పృధ్వీరాజ్ ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్స్ముని సుందరం, కృష్ణయ్య, రామచంద్రయ్య, కానిస్టేబుల్స్ విజయ్, ప్రతాప్, రాజ్దీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా పైడికత్తుల కాటయ్య



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సం ఘం తిరుపతి జిల్లా కమిటీ అధ్యక్షుడిగా పైడి కత్తుల కాటయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజా రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే కమిటీ ఉపాధ్యక్షు లుగా మున్నంగి బాబు, కార్యదర్శిగా పైడిక త్తుల చిన్న కాటయ్య, కోశాధి కారిగా ఆదూరు దిలీప్, సంయుక్త కార్యదర్శిగా యాసరపు బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా చర్మకార సేవా సంఘం అధ్యక్షుడు పైడికత్తుల కాటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చర్మకారులకు వచ్చే సంక్షేమ పథకాలను వారికి అందేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతామన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సంఘం అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వి.కోట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఆదివారం పాత్రికేయులు ఏర్పాటు చేసుకున్నారు.స్థానిక గెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించారు.వి.కోట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రాజేష్ (నేటి మన దేశం),ఉపాధ్యక్షులుగా రోషన్ (స్వతంత్ర టీవీ), ప్రధాన కార్యదర్శి గిరిబాబు (10టివి), కోశాధికారిగా తుకారాం (సుమన్ టివి), సంయుక్త కార్యదర్శులుగా సునీల్–1(రాజ్ న్యూస్), బాలకృష్ణ–2(హెచ్.ఎమ్– టివి)ప్రచార కార్యదర్శిగా గోపి–1(ఐ–న్యూస్), అశోక్–2 (V6–న్యూస్), గౌరవ అధ్యక్షులుగా దొరస్వామి (పబ్లిక్ టుడే), గౌరవ సలహాదారుగా రాజేంద్ర (బిగ్–టీవీ) సభ్యులుగా రమేష్ బాబు, మోహన్, సుబ్రహ్మణ్యం, సూర్య ప్రకాష్, సురేంద్ర, ఫయాజ్, అన్వర్, అక్రమ్, షఫీరుల్ల ఓటింగ్ ప్రక్రియ ద్వారా సభ్యులు ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పత్రిక విలువలను రక్షిస్తామని తెలిపారు.నాలుగో స్తంభం బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్నారు.



## కుప్పం హార్టికల్చర్ హబ్ సిబ్బంది ఏర్పాటుపై కలెక్టర్ దృష్టికి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పరిషత్ మందిరంలో ఆదివారం నిర్వహించిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వంలో కుప్పం హార్టికల్చర్ హబ్ ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ) ఏర్పాటు చేసి సుమారు 22 కూరగాయలు, పూలు ఇలా అనేక రకాలు డెవలప్మెంట్ చేసే ప్రక్రియ కొనసాగించారని, అతి తక్కువ ఖర్చుతో ఏడాదికి 3.5 కోట్లు టర్నోవర్ చేశారని, అయితే అక్కడ సిబ్బంది కొరత ఉందని పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేస్తే వండర్ క్రియేట్ చేయొచ్చని సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రాజెక్ట్ ఫెలో రిక్రూట్‌మెంట్‌కు ఇంటర్వ్యూలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రాజెక్టు ఫెలో రిక్రూట్మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐఐసీ క్లస్టర్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ డిఎం మమత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 10 లోపు పరిశీలనకు రావాలని కోరారు. షార్ట్ లిస్టెడ్ అభ్యర్థులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఇంటర్వ్యూలుకు మహిళా విశ్వవిద్యాలయం సెరికల్చర్ విభాగం వద్దకు రావాలన్నారు. పూర్తి వివరాలకు తమ వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

## రైతులు పంటల బీమా చేసుకోవాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రైతులు సాగు చేస్తున్న మామిడి, టమోటా పంటలకు భీమా చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారిని సంతోషి కుమారి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిడి, టమోటా పంటలు పండించే రైతులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. మామిడి పంటకు ఒక ఎకరానికి రూ.1750 చెల్లిస్తే, పంట నష్టం జరిగితే రూ.35 వేలు భీమా వస్తుందన్నారు. టమోటాకు ఒక ఎకరానికి రూ.1250 ఇన్సూరెన్స్ చెల్లించి, పంట నష్టం జరిగితే భీమా రూ.25 వేలు వస్తుందన్నారు. ఇన్స్యూరెన్స్ చెల్లించడానికి ప్రభుత్వం ఈ నెల 15 వ తేదీ వరకు గడువు ఇచ్చిందన్నారు. అక్టోబర్ 01 వ తారీఖు నుండి టమోటా పంట సాగు చేసేవారు టమోటా పంట ఇన్స్యూరెన్స్ చేయడానికి అర్హులని తెలిపారు. రైతులు పంటలకు భీమా చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల జరిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్కౌట్ విద్యార్థికి ఎమ్మెల్యే బొజ్జల అభినందనలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకి చెందిన స్కౌట్ విద్యార్థిని ఎస్. శ్రీనివాసులును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభినందించారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార్ సర్టిఫికెట్ పొందిన ఎస్. శ్రీనివాసులును అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్, సహాయ కమీషనర్ పార్వతి, స్కౌట్ మాస్టర్ యోగానందం, పాఠశాల కమిటి చైర్మన్ రజియా పాల్గొన్నారు.

## కమ్యూనిటేషన్ రికవరీ నిలుపుదల ఉత్తర్వులపై హర్షం



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర ఖజానా అండ్ లెక్కల శాఖ సంచాలకులు జారీ చేసిన మెమోలో అక్టోబర్ 31 20 24 నాటికి 11 సంవత్సరాల మూడు నెలలు కమ్యూనిటేషన్ కాల పరిమితి దాటిన ప్రతి ఒక్క పెన్షనర్‌కు కమ్యూనికేషన్ రికవరీ నిలుపుదల చేయవలసినదిగా రాష్ట్రం లోని ఖజానా కార్యాలయమునకు ఉత్తర్వులు ఇవ్వడం హర్షనీయమని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి. గురు రాజారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పలమనేరు నియోజకవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో నిర్ణయించిన 15 సంవత్సరాల కాలంలో కమ్యూటేషన్ రికవరీ పై రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టు ను ఆశ్రయించి ఇంటీరియర్ ఉత్తర్వులను పొందామన్నారు.19 80 లో బేసిక్ పెన్షన్ లో 10.7 శా తానికి సమానంగా 40 శాతం మొత్తాన్ని రిటైర్డ్ అయ్యే సమయంలో తీసుకొని 15 ఏళ్లలో ప్రభుత్వానికి చెల్లిస్తామన్నారు. అయితే20109వ పే కమిషన్ భారీగా జీతాలను పెంచడంతో బేసిక్ పెన్షన్ లో 8.4 శాతానికి తగ్గించి ఆ మేరకు 40 శాతం మొత్తాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు కమ్యూటేషన్ మొత్తాలను అందించామన్నారు. ఇదే సమయంలో రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లు12 శాతం నుంచి 7 శాతానికి తగ్గించారు.1980లో మనిషి సగటు జీవితకాలం 57 ఏళ్ల కాగా 2010లో 72 ఏళ్లకు పెరిగింది అన్నారు. సగటు వయసు పెరగడం వల్ల ప్రభుత్వానికి విశ్రాంతి ఉద్యోగి చెల్లింపులో నష్టం జరిగే అవకాశం తగ్గిపోయింది. పై విషయాలను రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టు ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, గౌస్, నరసింహులు, ఆంజప్ప, చంద్రశేఖర్, గురుస్వామి నాయుడు, రెడ్డప్ప, మస్తాన్,చక్రపాణి శెట్టి, మోహన్, సులోచన, వెంకటేష్, అక్బర్ బాషా, సాంబయ్య, సోమశేఖర్, బాలసుబ్రమణ్యం, వీరభద్ర గౌడు, మాలతి, నాగభూషణమ్మ, జిక్రియ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టాటా ఎనర్జీ డ్రింక్ పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ వద్ద నిర్వహించిన వి రన్ ఫర్ తిరుపతి కార్యక్రమంలో తిలక్ రోడ్ లోని ఎస్ బి బి మెడికేర్ ఆధ్వర్యంలో టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ ను యువతకు క్రీడాకారులకు ఉచితంగా పంపిణీ చేశారు. నగరం నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ కార్యక్రమానికి తరలి రావడంతో 5000 మందికి టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ తో పాటు అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎస్ బి బి మెడికేర్ ఎండి లోకేష్ చౌదరి, చేతన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 5 గంటలకే పెద్ద సంఖ్యలో తరలి రావడంతో క్రీడాకారులు ఎనర్జీ గా ఉండేందుకు టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్‌తో పాటు అరటి పండ్లు పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులు ఎక్కడ అలసిపోకుండా దృఢంగా ఉండేందుకు ఇవి పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులకు ఎస్ బి బి మెడికేర్ తరపున తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉయ్.ఫర్ రన్ కార్యక్రమంలోఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో పాటు తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ క్రీడాకారులు హాజరయ్యారు. గతంలో కూడా ఎస్ బి బి మెడి కేర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచితంగా ఎనర్జీ డ్రింక్ తో పాటు పండ్లు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. అలాగే తమ మెడికేరా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించినట్టు చెప్పారు.

### అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా,

## సంక్షేమ పథకాల్లో అర్హులుగా గుర్తించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగాను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులుగాను గుర్తించాలని ఫోరం పర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అండ్ మినీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేమేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పలమనేరులో సరస్వతి అధ్యక్షతన చిత్తూరు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. మొదట 42 రోజులు సమ్మె లో ప్రాణదానం చేసి చనిపోయిన 13 మందిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేమేశ్వరి మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమై సుమారు 48 సంవత్సరాలు గడుస్తున్నా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుని మోసం చేస్తున్నారని విమర్శించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో అంగన్వాడీలు ముందు వరుసలో ఉంటారనే విషయం తెలిసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. అంగన్వాడీలకు ప్రభుత్వాలు పెట్టే పని భారం వలన ఎంతోమంది శారీరక, మానసిక క్షోభ లకు గురై ప్రాణాలు కోల్పోయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాణాల విలువ తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలకు ఇస్తున్న గౌరవేతనాన్ని రద్దుచేసి కనీస వేతనం ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, అంగన్వాడీలకు ఆరోగ్య నిమిత్తం వేతనంతో కూడిన మెడికల్ లీవులు, రిటైర్మెంట్ అయిన అంగన్వాడి పేర్లు ఉద్యోగులుగా చూపించే యాప్ నుండి వెంటనే తొలగించాలన్నారు. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ స్కీం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 10 మండలాల వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలుగా శైలజ, కార్యదర్శిగా సరస్వతి, కోశాధికారిగా చిలకమ్మ, ఉపాధ్యక్షురాలుగా కవిత. సహ కార్యదర్శిగా నిర్మల, సభ్యులుగా రెడ్డమ్మ, అరుణ, కామాక్షి, నాగరత్న ,పరిమళ, లోహిత, గౌరవ అధ్యక్షులుగా డి.వి .మునిరత్నంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉద్యమాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం

**- కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.సునీత**

**-సావనీర్ ఆవిష్కరణ సభలోవక్తల ఉద్ఘాటన**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఉద్యమాల ద్వారానే రైతు సమస్యల పరిష్కారంఅవుతాయని రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.సునీత అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభల విశేషాలతో తెచ్చిన సావనీర్‌ని ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో ఆవిష్కరించారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.సునీత మాట్లాడుతూ వ్యవసాయాన్ని గిట్టుబాటు కానివ్వకుండా చేసిన పాలకుల విధానాలే వ్యవసాయ రంగ సంక్షోభానికి కారణమన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల తయారీని విదేశీ, బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టడం వల్లనే పెట్టుబడులు పెరిగి రైతాంగానికి గిట్టుబాటు కాకుండా పోయిందన్నారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని గత మూడేళ్లుగా రైతాంగం ఆందోళన చేస్తున్నా మోడీ మొండి వైఖరితో వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ఢిల్లీలో రైతులపై జరిగిన లాఠీచార్జిని ఆమె ఖండించారు. రైతాంగం సంఘటిత ఉద్యమాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ టియు న్యూ రాష్ట్ర నాయకులు ఎల్. లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ కారుచౌక కూలీలను అందించేందుకే రైతుల నుంచి బలవంతంగా భూములు గుంజి సెజ్‌ల పేర కంపెనీలకు కట్టబెట్టారని అన్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కంపెనీ యాజమాన్యాలు వెట్టి చేయిస్తున్నారని అన్నారు. రోజుకి 14గంటల పని దినాన్ని అమలు చేసేందుకు మోడీ పూనుకోవడం వెనక కార్పొరేట్ శక్తులు మన శ్రమ శక్తిని దోచుకునేందుకు అవకాశంకల్పించడమేనన్నారు. ఈ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య, ఆర్ సుబ్బరాయుడు జిల్లా నాయకులు జి.కృష్ణారెడ్డి, వి.రవీంద్ర, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు సిహెచ్ చిన ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.





## గంగ జాతరపై సమీక్ష సమావేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానికంగా వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర సంబంధించి ఆదివారం రాత్రి స్థానిక భజన మందిరం వద్ద జాతర కమిటీ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ 10 మంగళవారం రాత్రి చాటింపు, 17,18 తేదీలలో గంగ జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు ఐకమత్యంగా ఉండి గంగ జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగ జాతర కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు రజకులు తోటి కులస్తులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో ముఖ్యమంత్రి జిల్లాను సమగ్రాభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలి



(మొదటిపేజీ తరువాయి)

సొంత జిల్లాలో ఇన్చార్జి మంత్రిగా తాను ఆయన విజన్‌కు అనుగుణంగా అభివృద్ధి అలాగే జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు నిధులు జీకా, ఎంఎస్‌పి నిధుల ద్వారా జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.15 కోట్లతో 17 కాలువల మరమ్మత్తు చేపట్టగా 7 పనులు పూర్తి చేసి 2,740 ఎకరాల ఆయకట్టుకు సాగులోకి తెచ్చామన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా కుప్పం నియోజకవర్గాన్ని, విజయపురం మండలం కోసలనగరం, పలమనేరులో, చిత్తూరు మండలం వెంకటరామాపురంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించడం జరుగుతుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2,776 పశువుల షెడ్‌ల నిర్మాణం చేపట్టగా 50 షెడ్‌ల నిర్మాణం పూర్తి చేసి 1824 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంట సంజీవని, కాలువల పనులు ప్రారంభించామన్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 822 గ్రామాలకు గానూ 782 రెవెన్యూ గ్రామాలలో డ్రోన్‌ల సాయంతో రీసర్వే చేపట్టి సుమారు 3లక్షల ఎకరాలను రీ సర్వే చేశామన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించి ఈ నెల 17 నుండి 24 వరకు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కృత్రిమ అవయవాలను అందించే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీలో జిల్లా 5వ స్థానంలో, స్వర్ణాంధ్ర మిషన్ 2047 అభిప్రాయం సేకరణలో జిల్లా 5వ స్థానంలో, స్వచ్ఛతాహీ సేవలో జిల్లా ముందంజలో నిలిపిన జిల్లాకు కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిలను అభినందిస్తున్నానన్నారు. ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అన్నా కాంటీన్‌లను నిర్వహిస్తున్నామని, దీపం2 పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఏటా 3ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. రోడ్లలో గుంతలు పూడ్చి ప్రమాద నివారణచర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో త్వరలో స్కిల్ సెన్సెస్ నిర్వహించబోతున్నామని, యువత ఉపాధికి జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అధికారికంగా చూపుతున్న అంకెల గారడి తమకు అవసరం లేదని నిజమై న పద్దుల క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాప్రజానీకానికి చేసిన సంక్షేమాలను పక్కా ప్రణాళికలతో డిఆర్సి సమావేశంలో ఉంచాలన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలని, పంట నష్టం సంబందించి రైతులు ఇబ్బంది పడకుండా పంటల భీమాపై అవగాహన పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే పథకాలకు సంబందించి చిత్తూరు జిల్లాకు కేటాయింపుల విషయమై కేంద్ర మంత్రులతో చర్చించి జిల్లాకు మేలు చేకూర్చేలా కృషి చేస్తామన్నారు.





జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పిజిఆర్‌ఎస్ ద్వారా మొత్తం 20 వేల ఫిర్యాదులు అందాయని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 33 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, అందుతున్న ఫిర్యాదులలో దాదాపు 70 శాతం దారి సమస్య, డికెటి భూముల సమస్య, మ్యుటేషన్, గ్రామ నత్తం, ప్రభుత్వ భూముల ఆక్రమణ, రీ సర్వే సమస్యలు వంటి రెవెన్యూ సమస్యలు అందుతున్నాయన్నారు. రెవిన్యూ సమస్యలను గ్రామసభల ద్వారా తహసీల్దార్లు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడానికి ఆస్కారం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, సెక్రటరీ, సిసిఎల్‌ఏ నుండి తరచూ సమీక్షిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మల్బరీ యూనిట్ నిర్వహించేందుకు ఒక్కొక్క యూనిట్కు మూడు కోట్ల వరకు ఉంటుందని సబ్సిడీ ద్వారా 1.5కోట్లు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ మల్బరీ యూనిట్లు నిర్వహించిన తర్వాత మల్బరీసాగు రైతులకు సంబంధించి షెడ్ల యొక్క నిర్వహణ ఖర్చు 11 నుంచి 12 లక్షల వరకు పెరిగిందని ప్రభుత్వం నుంచి 5 నుంచి 6 లక్షల వరకు సబ్సిడీలు ఇవ్వ గలిగితే రైతులకు మద్దతు ఇవ్వవచ్చునని, ఇలా చేయడం వల్ల మల్బరీ సాగు రైతులు ముందుకు వచ్చి పట్టు పరిశ్రమలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో విద్యాశాఖ అధికారులకు ప్రజాప్రతినిధులంటే గౌరవం లేదని తాము అందించే ప్రజలకు సంబంధించిన సిఫార్సులను లెక్కచేయ కుండా వారిఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మండి పడ్డారు. సీఎం సొంత నియోజకవం మైన కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని ఇంపార్టెంట్ ఫిర్యాదులను తాను సిఫార్సు చేస్తే వాటిని పరిష్కరించకపోగా గంటల తరబడి కాలయాపన చేస్తూ ప్రజాప్రతినిధులను అగౌరపరిచే విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రి స్థాపించిన ఇండో-ఇజ్రాయిల్ అనుబంధంతో రూ.10కోట్లు నిధులతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సుకు ప్రిస్టేజెస్ స్కోచ్ అవార్డు లభించిందన్నారు. ప్రభుత్వ విప్, జిడి నెల్లూరు ఎమ్మెల్యే విఎం థామస్ మాట్లాడుతూ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ దేశం యొక్క గుర్తింపు అనేది ఆ దేశంలో పండించే పంటలపై ఆధారపడి ఉంటుంద ని, ప్రస్తుతం టెక్నాలజీ చాలా మెరుగ్గా ఉందని, తక్కువ సమయంలోనే ఎక్కువ పంటలు పండే విధంగా చేసి దిగుమతులు అధికంగా రాబట్టవచ్చుని, మన ప్రాంతంలోని మట్టిని గుర్తించి దాని యొక్క నాణ్యత, దానిరకం ముందుగా గుర్తించి సోయిల్ టెక్నా లజీ ప్రకారం ఏ పంట పండిస్తే ఎక్కువ దిగుబడి వస్తుందో ఆ పంటలు వేయా లని తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయానికి సంబందించి అవసరమైన మెలకువలపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రతిశాఖ ద్వారా అమలు చేసే కార్యక్రమాలకు సంబందించి ప్రజా ప్రతినిధులకు సమాచారాన్ని అందింవ్వాలన్నారు. అధికారులందరూ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని కలిసి పని చేయాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారులకు శాసనసభ్యులు అంటే కనీస గౌరవం కూడా లేదని వారు కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులుగా భావించుకుంటూ ప్రజా ప్రతినిధులను అగౌర పరుస్తున్నారని శాసనసభ్యులు తెలిపే సమస్యలకు కనీస సమాధానం కూడా ఇవ్వడం లేదని ఆ శాఖ ఏమైనా ప్రత్యేకించిన ప్రభుత్వ శాఖనా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో 10 సంవత్సరాల క్రితం చెరుకు ప్రధానమైన వాణిజ్య పంట దాని ద్వారా వచ్చే నల్ల బెల్లం పైన ఆంక్షలు పెట్టడం వల్ల రైతులు చెరుకు సాగును తగ్గించారన్నారు. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు మన దేశంలో విజయవంతంగా కొనసాగుతున్నాయని, రైతు ఎఫ్‌పిఓ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, రాష్ట్ర వానికుల క్షత్రియ కార్పోరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ సి ఆర్ రాజన్ ,చూడ చైర్పర్సన్ కటారి హేమలత, కడ పీడి వికాస్ మరమ్మత్, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ డి ఏ పిడి శ్రీదేవి, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖలు, పంచాయతీ రాజ్, సమగ్ర శిక్ష, విద్యా శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల సమీక్ష జరిగినది. ఈ సమావేశంలో వివిద శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.









## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.



## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి షణ్ముగం ఘన సన్మానం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణాశాఖ, యువజన క్రీడలతోపాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్‌తో కలసి ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి హాజరయ్యేందుకు ముందుగా నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ నివాసానికి విచ్చేసిన మంత్రిని షణ్ముగం ఘనంగా సన్మానించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొద్దిసేపు చర్చించి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా పనిచేయాలని మంత్రి రాంప్రసాద్ తెలిపినట్లు షణ్ముగం పేర్కొన్నారు.



## ముగిసిన గ్రంథాలయ జాతీయ సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన టెంపుల్ (టెక్నాలజీ, ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఫర్ అకడమిక్ అండ్ పబ్లిక్ లైబ్రరీ ఎంపవర్మెంట్) జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, విఎస్‌యు విసి విజయ్‌భాస్కర్, ద్రావిడ యూనివర్సిటీ విసీ దొరస్వామి, ఎస్ వి యు రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతినాయుడు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను గ్రంథాలయాలకు చేరువచేయాలని, దీని కొరకు ఉన్న వివిధ రకాల సమాచారాన్ని ఏఐ ద్వారా కంప్యూటర్ డిజిటలైజేషన్ చేసి విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక ప్రక్రియ చేత వారి చేతుల్లో ఉన్న మొబైల్‌కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల సమస్యలను విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రంథాలయ పాలసీ తీసుకొస్తామని తెలియజేశారు.

**శాప్ చైర్మన్ రవి నాయుడుకు ఘన సన్మానం....** ఎస్వీయు లైబ్రరీ సైన్స్ పూర్వ విద్యార్థి, శాప్ చైర్మన్ రవి నాయుడును ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు. సెనేట్ హాలులో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. వర్సిటీ కేంద్రీయ గ్రంథాలయ డైరెక్టర్ ఆచార్య కొంగర సురేష్ బాబును సదస్సుకి విచ్చేసిన ప్రతినిధులు, ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకులు డా. కిషోర్, డా.సాదు రంగనాథ్, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, లైబ్రరీ సైన్స్‌విభాగ విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116